ఊరెళ్లి వచ్చేలోగా ఇంట్లో చోరీ

వెంగళరావునగర్: ఊరెళ్లి వచ్చేలోగా సామాన్లు చోరీకి గురైన సంఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... కడప ప్రాంతానికి చెందిన వెంకట కిశోర్ నగరంలోని జవహర్‌నగర్‌లో నివాసం ఉంటూ ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. ఈనెల 12న కుటుంబం మొత్తం స్వగ్రామానికి వెళ్లి శనివారం వచ్చి చూడగా ఇంట్లోని విలువైన వస్తువులు కనిపించలేదు. చుట్టుపక్కల విచారించినప్పటికీ ఫలితం లేకపోవడంతో కిశోర్ మధురానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి సేవిస్తూ వివాహితకు వేధింపులు

బంజారాహిల్స్: నిత్యం మద్యం, గంజాయి సేవిస్తూ వేధింపులకు పాల్పడుతున్నాడని ఓ మహిళ భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... ఇందిరానగర్‌లో నివసించే ఆనంద్ (24) సినిమాలలో షూటింగ్‌లు చేస్తుంటాడు. గతేడాది ఓ యువతితో పెళ్లి జరిగింది. అయితే పెళ్లి నాటి నుంచి ఆనంద్ గంజాయి సేవిస్తూ అతడి భార్యను చిత్ర హింసలకు గురిచేస్తున్నాడు. అంతేకాకుండా తన అత్త పద్మ, ఆడపడుచు వరలక్ష్మిలు రూ. 20 లక్షలు అదనపు కట్నం తేవాలంటూ తీవ్రమైన వేధింపులకు పాల్పడుతున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ఆనంద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయ గ్రంథం.. మన భారత రాజ్యాంగం

సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: భారతీయులు అందరూ సమానులేనని నిర్దేశించి చెప్పిన న్యాయ గ్రంథం మన భారత రాజ్యాంగమని అని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దాసరథి థియేటర్స్ ద్వితీయ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ... రాజ్యాంగ ప్రవేశిక అందరికీ అర్థమయ్యేలా తాను పాటగా రాయనున్నట్లు చెప్పారు. రెండేళ్లుగా దాశరథి ఫిలిం సొసైటీ షార్ట్ ఫిలిమ్స్‌ను ప్రదర్శిస్తూ గొప్ప సామాజిక సేవా చేస్తోందని ప్రసంసించారు. ఒక పాఠశాల, రెండు కళాశాలలు స్థాపించి వేలాది మంది పేద విద్యార్థులకు బంగారు బాట చూపెట్టిన పాలెం సుబ్బయ్య బయోపిక్‌కు తాను ఉచితంగా పాట రాస్తానని హామీ ఇచ్చారు. ఎస్‌వీకే కార్యదర్శి వినయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాడబూసి శ్రీధరాచార్యులు, దాశరథి ఫిలిం సొసైటీ కార్యదర్శి బీడీఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలి

ముషీరాబాద్: ఆర్యవైశ్యులు వ్యాపారానికే పరిమితం కాకుండా విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రాణించాలని అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ముషీరాబాద్ ఆర్యవైశ్య హాస్టల్‌లో యూపీఎస్సీ ప్రిలిమ్స్‌కు సన్నద్ధమవుతున్న హరి, శ్రీనిధి, స్వామి తదితరులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ నాయకులు గంజి రాజమౌళి గుప్తా, రమేష్‌గెల్లీ, నాయకులు సత్తయ్య, కృష్ణమూర్తి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ముషీరాబాద్: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. ఆదివారం ముషీరాబాద్ డివిజన్‌లోని ఇండోర్ స్టేడియంలో రోటరీ క్లబ్, మా ఈఎన్‌టీ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దీన్‌దయాల్‌రెడ్డి సహకారంతో జరిగిన కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, శివముదిరాజ్, శ్రీధర్‌గౌడ్, బల్లా ప్రశాంత్, బల్వంత్, మేరీ, జావిద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంతోనే రిజర్వేషన్ ఫలాలు

రహమత్‌నగర్: రాజ్యాంగం మూలంగానే రిజర్వేషన్ ఫలాలు దేశ ప్రజలకు అందుతున్నాయని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎస్పీఆర్‌హిల్స్‌లో స్టడీ ఫర్ దళిత్ సెంటర్(సీడీఎస్)లో ఆదివారం నిర్వహించిప '75 ఏళ్ల భారత రాజ్యాంగ ప్రయాణంలో భారత రాజ్యాంగం, సామాజిక, ఆర్థిక, న్యాయ సాధనలో సమీక్ష' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో పలువురు న్యాయ కోవిదులు, మేధావులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 'సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ఎలాగో, రాజ్యాంగ నిర్మాత కూడా అలాగేనన్నారు. రాజ్యాంగం రచన సమయంలో ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి రాజ్యాంగాన్ని అంబేడ్కర్ రచించారని చెప్పారు.


బేగంపేటలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్..


బేగంపేట పాటిగడ్డలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..


సనత్‌నగర్ లింగయ్యనగర్‌లో వెల్లాల రామ్మోహన్..


బేగంపేట కుందన్‌బాగ్ అపార్ట్‌మెంట్స్ వద్ద..

జైహింద్

వాడవాడలా గణతంత్ర వేడుకలు..

గణతంత్ర వేడుకలు ఆదివారం వాడవాడలా ఘనంగా జరిగాయి. మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. సనత్‌నగర్, సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కాలనీలు, అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ల కార్యాలయాల ముందు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొని జెండావిష్కరణ చేశారు. విద్యా సంస్థల్లో వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే చిన్నారులు స్వాతంత్ర్యసమరంలో పోరాడిన మహనీయుల వేషాధారణలో ముచ్చటగొల్పారు. ఈ సందర్భంగా దేశభక్తిని రగిల్చేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

– సనత్‌నగర్


బేగంపేట స్వామి రామానందతీర్థలో ఎమ్మెల్సీ వాణీదేవి..


సనత్‌నగర్ బస్టాండ్‌లో ఎమ్మెల్సీ రెహ్మత్‌బేగ్, షౌకత్


బేగంపేట రైల్వేస్టేషన్ వద్ద..కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ..


జెక్‌కాలనీలో..కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి


మోడల్‌కాలనీలో అధ్యక్షుడు సారిపల్లి కొండల్‌రావు తదితరులు..


బేగంపేట ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో..


సీతాఫల్‌మండిలో ..


తార్నాకలో డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి


అంబేద్కర్‌నగర్‌లో ఎమ్మెల్యే శ్రీ గణేష్


తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యునిటీ హాల్లో..


బోయిన్‌పల్లిలో ఎమ్మెల్యే మల్లారెడ్డి.


తార్నాకలో బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో..


న్యూస్ పేపర్స్ హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


పార్శీగుట్టలో మందకృష్ణ మాదిగ ..


బౌద్ధనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..


వారాసిగూడలో కార్పొరేటర్ కంది శైలజ


బౌద్ధనగర్‌లో ఏసీపీ జైపాల్‌రెడ్డి


సికింద్రాబాద్‌లోని ఆర్ఆర్‌సీ గ్రౌండ్‌లో..


శాషాపహాడ్‌లో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో...


పద్మారావునగర్ పార్కు ఆవరణలో ...


రాంగోపాల్‌పేట్‌లో కార్పొరేటర్ చీర సుచిత్ర


మారేడుపల్లిలో కార్పొరేటర్ కొంతం దీపిక


మైలార్‌గడ్డలో చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి..


గాంధీ మెడికల్ కాలేజీలో..


గాంధీ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ ..


అడ్డగుట్టలో కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

ఆకట్టుకున్న విన్యాసాలు..


విన్యాసాలు చేస్తున్న శునకం


ఆర్‌పీఎఫ్ పోలీసులు ..

అడ్డగుట్ట: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సికింద్రాబాద్‌లోని ఆర్ఆర్‌సీ గ్రౌండ్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్, ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, లలిత కళా సమితిల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా హాజరైన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌కు ఆర్‌పీఎఫ్ రక్షణ పోలీసులు గౌరవ స్వాగతం పలికారు. దేశానికి సేవ చేయడానికి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి అంకిత భావం, నిబద్ధతతో కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని రైల్వే జీఎం ఏకే. జైన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

'వెయ్యి గొంతులు...' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరశురాం తదితరులు

రసూల్‌పురా : ఎస్సీ వర్గీకరణకు అడ్డుకునే వారికి కనువిప్పు కలిగే విధంగా ఫిబ్రవరి 7న నగరంలో నిర్వహించే లక్ష డప్పులు..వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట కార్యవర్గ సభ్యులు పరశురాం కోరారు. ఆదివారం కంటోన్మెంట్ మడ్‌ఫోర్ట్ అంబేద్కర్‌నగర్, శ్రీరాంనగర్ బస్తీ డబుల్‌బెడ్‌రూం ఇండ్ల వద్ద ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకిషన్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, అజిత్‌కళ్యాణ్ పాల్గొన్నారు.

సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

లాలాపేట: తార్నాక డివిజన్ లాలాపేటలోని విద్యోదయ పబ్లిక్ స్కూల్ 2000 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సిల్వర్ జూబ్లి వేడులకను ఘనంగా నిర్వహించారు. పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

ద్విచక్ర వాహనం చోరీ

వెంగళరావునగర్: డ్యూటీకి వెళ్లి వచ్చేలోగా ద్విచక్ర వాహనం మాయమైన సంఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పల్నాడు ప్రాంతానికి చెందిన ఎస్.భరత్ స్థానిక మధురానగర్ హాస్టల్‌లో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 25వ తేదీ నైట్ డ్యూటీకి వెళ్లి ఆదివారం ఉదయం వచ్చాడు. అయితే హాస్టల్ ఎదుట పార్క్ చేసిన ద్విచక్ర వాహనం కనిపించలేదు. దీంతో మధురానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు.

మార్చి 1లోపు అంబర్‌పేట ఎస్టీపీ పూర్తి

సాక్షి,సిటీబ్యూరో: అంబర్‌పేట్ ఎస్టీపీ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన మార్చి 1వ తేదీ లోపు పూర్తి చేయాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఈడీ మాయంక్ మిట్టల్‌తో కలిసి ఎస్టీపీని సందర్శించారు. ఎస్టీపీ నిర్మాణ స్థితిగతులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సివిల్ పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఎలక్ట్రో మెకానికల్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రెండు బేసిన్ల డ్రై రన్ కూడా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఎస్టీపీకి విద్యుత్ సరఫరాకు సంబంధించిన విద్యుత్ స్తంభాల నిర్మాణం 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అంతర్గత రహదారులు, పెయింటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎస్టీపీ ప్రాంగణంలో సుందరీకరణ, గార్డెనింగ్ పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్టీపీ డివిజన్ 1 జీఎం, అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

వర్గీకరణ చేసేంతవరకు పోరాటం ఆగదు


సన్నాహక సమావేశంలో పాల్గొన్న దరువు ఎల్లన్న

లాలాపేట: ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న నిర్వహించతలపెట్టిన వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఎమ్మార్పీఎస్ సాంస్కృతి కళాసారధి దరువు ఎల్లన్న పిలుపునిచ్చారు. ఆదివారం తార్నాక డివిజన్ పరిధిలో వినోభానగర్ కమ్యునిటీ హాలులో సన్నాహక సమావేశం నిర్వహించారు. దరువు ఎల్లన్న మాట్లాడుతూ..వర్గీకరణ చేసేంతవరకు పోరాటం ఆపేదిలేదన్నారు. ఫిబ్రవరి 7న మాదిగలు, మాదిగ ఉపకులాలు భారీ సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో వినోభానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి పరమేష్ పాల్గొన్నారు.

వీఎస్‌టీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

వీఎస్‌టీ యూనియన్ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: నగరంలో ప్రతిష్టాత్మకమైన వాజీద్ సుల్తానా టుబాకో (వీఎస్‌టీ) కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ ఎంపీ, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం వీఎస్‌టీ యూనియన్ కార్యాలయంలో నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కార్మికులు కంపెనీకి వెళ్లడానికి ఏసీ బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం మంచి వేతన ఒప్పందంతో పాటు నాలుగు బెనిఫిట్స్ కల్పిస్తామని పేర్కొన్నారు. కొత్తగా ఉద్యోగ నియామకాలలో రిటైర్డ్ ఉద్యోగుల పిల్లలకు ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె. రాజు, ఎల్‌డీ పాల్, శ్రీనివాస్‌యాదవ్, కృష్ణారెడ్డి, నగేష్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు ఆర్‌డీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.